ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 03.04.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 2025 వక్ఫ్ సవరణ బిల్లు – పరిశీలన, ఆమోదం కోసం రాజ్యసభ ఈరోజు చర్చను చేపట్టింది.

2. కంచ గచ్చిబౌలీలో వివాదస్పద 4 వందల ఎకరాల భూమిలో తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఒక్క చెట్టును కూడా నరకవద్దని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.

3. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు.

4. రానున్న నాలుగు రోజుల్లో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**REV RS-WAQF:**

2025 వక్ఫ్ సవరణ బిల్లు – పరిశీలన, ఆమోదం కోసం రాజ్యసభ ఈరోజు చర్చను చేపట్టింది. వక్ఫ్ సవరణ బిల్లు , 2025 వారసత్వ ప్రదేశాలను రక్షించడానికి సామాజిక సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి నిబంధనలతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణను క్రమబద్ధీకరించడా న్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఆస్తి నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం , వక్ఫ్ బోర్డులు స్థానిక అధికారుల మధ్య సమన్వయాన్ని క్రమబద్ధీకరించడం భాగస్వాముల హక్కులను పరిరక్షించడం ద్వారా పాలనను మెరుగుపరచడం కూడా ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. బిల్లును

ప్రవేశపెడుతూ కేంద్ర మైనారిటి వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు వివిధ భాగస్వాములతో పాటు సంయుక్త పార్లమెంట్ కమిటీతో వివరణాత్మక సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ బిల్లును తీసుకొచ్చామన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఈ బిల్లుకు మద్దతివ్వాలని మంత్రి కోరారు.

**సౌండ్ బైట్ .. కిరణ్ రిజీజు**

లోక్ సభ నిన్న రాత్రి ఈ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే.

**NSD**
**SC-HCU**

కంచ గచ్చిబౌలీలో వివాదస్పద నాలుగు వందల ఎకరాల భూమిలో తదుపరి ఆదాశాలు జారీ చేసే వరకు ఒక్క చెట్టును కూడా నరకవద్దని సుప్రీంకోర్ట్ – రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. HCU కి అనుబంధంగా ఉన్న కంచ గచ్చిబౌలీలో తవ్వకాలు, చెట్ల నరికివేతను నిలిపివేయాలని రాష్ట్ర హైకోర్ట్ ప్రభుత్వానికి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన 24 గంటల్లోపు జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ స్టే ఆర్డర్ జారీ చేసింది. ఈ భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ TGIIC కి కేటాయించారు. ఈ అంశంపై హైకోర్టులో విచారణ కొనసాగుతుందని స్పష్టం చేస్తూ, ఈ సాయంత్రం నాటికి ఆ స్థలాన్ని సందర్శించి సుప్రీంకోర్టుకు మధ్యంతర నివేదిక సమర్పించాలని తెలంగాణ హైకోర్ట్ జ్యుడిషియల్ రిజిస్ట్రార్ ను - అత్యున్నత న్యాయస్థానం అదేశించింది. హైకోర్ట్ అధికారికి వెంటనే ఈ ఆదేశాలు తెలియజేయాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది.

**DESK**

**పొంగులేటి**

రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. ఈరోజు మంత్రి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో పర్యటించి , నాయకన్ గూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...

యాసంగిలో కూడా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు.

**సౌండ్ బైట్ ... పొంగులేటి**

దేశ చరిత్రలో మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు.

**PTC, KHAMMAM**

**DHARNA:**

కంచ గచ్చిబౌలి భూములను రక్షించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి విభాగాలు ఈరోజు సైఫాబాద్ లోని డాక్టర్ అంబేద్కర్ సచివాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించాయి. స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, పిడిఎస్ యు తో సహా కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్నారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటి హెచ్ సి యు వద్ద ABVP ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి.

**PTC, HYD**

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్**

ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను హెచ్చరించారు. కరీంనగర్ జిల్లాలో ఈరోజు అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం

నిర్వహించి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ సంక్షేమం కోసం కేటాయించిన నిధులను ప్రక్కదారి పట్టిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని , బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**బక్కి వెంకటయ్య.................... బైట్**

**పిటిసి, కరీంనగర్**

**TPCC:**

భారత రాష్ట్ర సమితి పార్టీ తన దశాబ్ద కాల పాలనలో పెద్ద ఎత్తున భూ కుంభకోణాలకు పాల్పడిందని, ఆర్థిక విధ్వంసం సృష్టించిందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈరోజు న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన... ప్రభుత్వ భూముల అమ్మకాల ద్వారా రాష్ట్రానికి జరిగిన విధ్వసంపై చర్చకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధమా అని ప్రశ్నించారు. తెలంగాణలో తిరిగి అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు చేసిన వాదనను మహేష్ కుమార్ గౌడ్ త్రోసిపుచ్చారు.

**PN**

**KTR:**

కంచ గచ్చిబౌలి భూములను భవిష్యత్ తరాల కోసం ఆకుపచ్చ స్వర్గధామంగా పరిరక్షించడానికి తమ పార్టీ కట్టుబడి ఉందని బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహణ అధ్యక్షుడు తారక రామారావు పునరుద్ఘాటించారు. తమ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చాక ఈ భూములను ఎకో పార్క్ గా అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ భూముల్లో తమ ప్రభుత్వం ఎటువంటి నిర్మాణాలు గాని ఇతరత్రా అభివృద్ధి పనులకు గాని అనుమతించదని అంటూ ఈ భూములను ఎవరూ కొనరాదని కూడా హెచ్చరించారు.

**X**

**వాతావరణం**

రానున్న నాలుగు రోజుల్లో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ఈ నాలుగు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ మేర తగ్గుతాయని ఆ శాఖ పేర్కొంది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో ఒకటి, రెండు చోట్ల వర్షాలు కురిశాయి.

పిఎన్

**RAINS:**
వేసవి ఎండల నుండి ఉపశమనం కలిగిస్తూ ఈ మధ్యాహ్నం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అనేక ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వానలు పడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో నీరు నిలిచి పోవడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. ఇలా ఉండగా, రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.
**PN**

**అకాల వర్షంతో నష్టపోతున్న రైతులు**

కొమరమ్ భీమ్  ఆసిఫాబాద్ జిల్లాలో ఈరోజు ఆసిఫాబాద్ , కౌటాల, సిర్పూర్(టి), దహెగాం, కెరమెరి, పెంచికలపేట లలో ఓ మోస్తరు నుండి  భారీ వర్షం, మిగతా మండలాల్లో చిరుజల్లులు కురిసాయి. దీంతో కల్లాలలో ఆరబోసిన మిర్చి , మొక్కజొన్న పంట నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అకాల వర్షంతో పంట లు నష్టపోయామని కౌటాల మండలానికి చెందిన రైతు భీమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

బైట్ ... రైతు భీమేష్

పిటిసి, ఆసిఫాబాద్

**పిడుగుపాటుతో ఇద్దరు మృతి**

నాగర్ కర్నూలు జిల్లా, పదర మండలం, కోడొనిపల్లి గ్రామంలో ఈ మధ్యాహ్నం పిడుగుపాటుతో ఇద్దరు మహిళా కూలీలు  మృతి చెందగా ,  మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.   గాయపడిన మహిళను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**IPL T20:**

ఐపీఎల్ టీ20 క్రికెట్ లో భాగంగా  ఈరోజు  కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో  జరిగే మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ:**

భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి   ,  పట్టాభిషేక మహోత్సవానికి పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టామని జిల్లా     పోలీస్ సూపరింటెండెంట్  రోహిత్ రాజు తెలిపారు. ఇందులో భాగంగా పార్కింగ్ స్థలాలు  ,కళ్యాణ మంటపం ,  సెక్టార్లు, లడ్డూ ,  తలంబ్రాల కౌంటర్ల వద్దకు భక్తులు సులభంగా  చేరుకునే విధంగా  పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక   QR  కోడ్ ను , ఆన్లైన్ లింకును అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

PTC- B.KGM

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి   రాత్రి  7 గంటల  05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**DHARNA:** The left party students' wings today attempted to besiege Dr. BR Ambedkar Secretariat at Saifabad demanding to protect Kancha Gachibowli lands. The activists including the Student Federation of India and PDSU participated in the dharna. The police intervened and took them into custody. Meanwhile, protests are continuing at Hyderabad Central University (HCU). Protest took place at HCU by ABVP. The protesters tried to enter the main gate of University, the police stopped them leading to tension at HCU. The University of Hyderabad (UoH) students now launched relay hunger strike from today. Around 20 students, including UoH Students Union general secretary Nihad Sulaiman, sat on relay hunger strike at the university North gate demanding immediate cessation of forest destruction and removal of bulldozers from the university campus. PTC/HYD 12

**RAINS:** Providing much-needed relief from the prolonged heat, heavy rains swept across parts of Hyderabad this afternoon. Several areas experienced thunderstorms, with some parts witnessed hailstorms. According to data from the Telangana Development Planning Society (TGDPS), Kukatpally received 27 mm of rainfall followed by 22.3 mm in Alwal, 15.5 mm in Banjara Hills and 7 mm in Khairatabad. In few areas water logging occurred leading to slow traffic movement. Meanwhile, the India Meteorological Department has issued orange and yellow alerts for several districts in Telangana. PN 8

**SC-HCU:** The Supreme Court ordered Telangana Chief Secretary to ensure that not a single tree is cut until further orders in the disputed 400 acres land at Kancha Gachibowli. The stay order by a Bench headed by Justice B.R. Gavai comes within 24 hours of the Telangana High Court issuing an interim direction to the State government to stop excavations and felling of trees in Kancha Gachibowli in attached to University of Hyderabad. The land has been allotted to Telangana Industrial Infrastructure Corporation (TGIIC). The apex court, while clarifying that the proceedings in the Telangana High Court would continue, directed the Registrar (Judicial) of the Telangana High Court to visit the site and submit an interim report to the Supreme Court by this evening. The Supreme Court Registry was ordered to communicate the direction to the High Court officer immediately. DESK 12



**REV RS – WAQF:** The Rajya Sabha has taken up Waqf (Amendment) Bill, 2025 for consideration and passing. The Waqf (Amendment) Bill, 2025 aims to streamline the management of Waqf properties, with provisions to safeguard heritage sites and promote social welfare. The legislation also aims to improve

governance by enhancing transparency in property management, streamlining coordination between Waqf Boards and local authorities and protecting stakeholder's rights. The Bill also seeks to improve the economic and social status of Muslim women, particularly widows and divorced women. The Bill is intended to make the Waqf Board more inclusive, having representation from different Muslim sects for better Waqf governance and decision-making. Moving the bill, Minority Affairs Minister Kiren Rijiju said that the bill has been brought after a detailed consultation with the stakeholders as well as in the Joint Parliamentary Committee. He urged the opposition parties to support this bill. The Lok Sabha passed the Bill last night. NSD 14(SOUND BITES)

**KTR:** BRS working president K T Rama Rao has reaffirmed his party's commitment to preserving Kanche Gachibowli as a green haven for future generations. Taking to Social Media Taraka Rama Rao assured the public that once the BRS party returns to power, the land would be dedicated to creating Hyderabad's largest eco-park, with no construction or development allowed. He also issued a warning to potential buyers, urging them to exercise caution. He emphasised that the decision was backed by BRS chief K. Chandrashekar Rao and had full support from all party members. X 8

**TPCC:** Telangana Pradesh Congress Committee (TPCC) President Mahesh Kumar Goud accused the Bharat Rashtra Samithi party of orchestrating large-scale land scams and causing "economic destruction" during its decade-long tenure. Speaking to reporters in New Delhi today, Mahesh Kumar Goud asked whether the BRS was ready for a debate on the destruction caused to Telangana by selling lands. He vowed to hold the BRS accountable while dismissing BRS working president K. T. Rama Rao's claims of coming back to power in Telangana. The TPCC chief reiterated that 400-acres of land in Kancha Gachibowli, abutting University of Hyderabad, rightfully belongs to the government. PN 9



**IPL T20**: In IPL T20 Cricket, Kolkata Knight Riders will face Sunrisers Hyderabad at Eden Gardens in Kolkata this evening. The match is scheduled to start at 7.30 PM. Earlier, Gujarat Titans defeated Royal Challengers Bengaluru by 8 wickets at M.Chinnaswamy Stadium in Bengaluru last night. Punjab Kings is currently leading the standings followed by Delhi Capitals on second and RCB on 3rd position. NSD 5

**POLICE:** Hyderabad Police Commissioner CV Anand said that elaborate security arrangements were made for Sri Ram Navami Shobha Yatra on Sunday. Police

Commissioner who chaired a coordination meeting with officers from all departments at Draupadi Garden in Sitaram Bagh in Hyderabad today, said procession will start from Mangalhat, proceeding via Puranapool Gandhi Statue, Jummerath Bazaar, Siddiamber Bazar, Afzalgunj, Gowliguda, Andhra Bank crossroads and conclude at Hanuman Gymnasium grounds in Koti. He said the police made security arrangements all along the yatra route to prevent any untoward incidents. The people and the festival organizers should cooperate with the police for peaceful conduct of the yatra," he said. He requested organizers to make arrangements for the yatra from midnight onwards. A joint control room will be set up in the ICCC building to monitor the yatra, he added. PN 12

**IAF:** The Indian Air Force (IAF) agreed in principle to the proposal of State Government for civil aircraft operations from Adilabad airfield. There has been a long pending demand from denizens of Adilabad for establishment of an airport in the district headquarters town, where an old airstrip of the IAF is located on the periphery. In response to a request from the Telangana government for setting up of an airport in Adilabad for civil operations, a communiqué from the Ministry of Defence said, the proposal for an aircraft has been examined in consultation with the IAF and it in principle agreed to the proposal of the Telangana government for civil aircraft operations from Adilabad airfield the communiqué added. DESK9

**BOMB:** Panic prevailed at Medchal District Collectorate Complex today when a mail was received by the authorities informing bomb has been planted. Following information, the local police and bomb squad reached complex and took up checking of the premises. The collectorate officials, staff heaved a sigh of relief after the police confirmed it was hoax. PTC/MCL 5



**WEATHER:** Thunderstorms accompanied by lightning and gusty winds are very likely to occur at isolated places in Telangana during the next four days. Meteorological Centre said in its daily weather report that light to moderate rain or thundershowers is likely to occur at a few places in the State during the next four days. Due to this Maximum temperatures are likely to fall by 2 to 4 degrees Celsius in Telangana during the next 4 days. Rain occurred at one or two places in the State during the last 24 hours. PN 7

**HEADLINES**

1. The Rajya Sabha takes up Waqf (Amendment) Bill, 2025 for consideration and passing.

2. The Supreme Court orders Telangana Chief Secretary to ensure that not a single tree is cut until further orders in the disputed 400 acres land at Kancha Gachibowli.

3. Congress party accuses the Bharat Rashtra Samithi party of orchestrating large-scale land scams and causing “economic destruction” during its decade-long tenure.

4. Thunderstorms accompanied by lightning and gusty winds are very likely to occur at isolated places in Telangana during the next four days.

**ORDER**

RS WAQF – SC HCU – DHARNA – TPCC – KTR -

**BREAK**

POLICE – BOMB – IAF - RAINS – WEATHER — IPL – OTHER ITEMS IF ANY….